# అన్ని విషయములయందు స్వాతంత్ర్యము కలదు

## (Everything is Permissible)

*అన్ని విషయములయందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు క్షేమాభివృద్ధి కలుగ జేయవు. ఎవడును తన కొరకే కాదు, ఎదుటివాని కొరకు మేలు చేయ చూచుకొనవలెను. 1 కొరింథీ. 10:23.*

"మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:31) అనేది యూదులకు యేసు వర్తమానం. "కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు" (యోహాను 8:36). ఇప్పుడు క్రైస్తవులు కుమారత్వ కార్యక్రమాన్ని పూర్తి హక్కులతో ఆనందిస్తున్నారు; కాబట్టి, మనం దేవుని రాజ్యానికి వారసులం మరియు ఆయన రాజ్యమందున్న నిత్య జీవానికి వారసులం (గలతీ. 4:4-7). మనం యేసు రాక కోసం ఎదురు చూస్తున్నాం, అందును బట్టి మనం మన క్రొత్త శరీరాలను మరియు మనస్వాస్థ్యమును పొందవచ్చును (1 కొరింథీ. 1:7; 15:42, 43; ప్రకటన 21:7).

పాపము నుండి విడుదల అనేది ప్రసంగీకులకు ఇష్టమైన అంశం మరియు అది అలాగే ఉండి తీరాలి, కాని తర్వాత ఏమిటి? అంటే ఆ తర్వాత ఇష్టమైన అంశం ఏమిటి? పరిచారకులు, పెద్దలు మందను మేపే పాఠాల సంగతేమిటి?

*ప్రభువునందు పిలువబడిన దాసుడు ప్రభువు వలన స్వాతంత్ర్యము పొందినవాడు. ఆ ప్రకారమే స్వతంత్రుడైయుండి పిలువబడినవాడు క్రీస్తు దాసుడు. మీరు విలువ పెట్టి కొనబడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకుడి. 1 కొరింథీ. 7:22, 23.*

పైన తెలియజేయబడిన లేఖనంలో రోమా సామ్రాజ్యమందు దాసుడైయుండిన ఒక క్రైస్తవుడ్ని గూర్చి పౌలు వ్రాస్తున్నాడు. రోమాలోని పరిశుద్ధులకు అతడు వ్రాసిన పత్రికలో, అతడు ఇలా అన్నాడు, "అయినను ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము; దాని అంతము నిత్య జీవము" (రోమా 6:22). ఇది సంఘానికి తర్వాత బాగా అవసరమైన పాఠాల వరుస క్రమము. హెబ్రీ గ్రంథకర్త ఇలాగే ప్రోత్సహించాడు, "కాబట్టి నిర్జీవ క్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు, దేవుని యందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చిన బోధయు, హస్త నిక్షేపణమును, మృతుల పునరుత్థానమును, నిత్యమైన తీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణులమగుటకు సాగిపోదము" (హెబ్రీ. 6:1). గుణములోను మరియు వ్యక్తిత్వములోను యేసుక్రీస్తు పోలికగా మార్చబడటానికి, మనల్ని మనం నూతనపరచుకొనడానికి, "మహిమ నుండి అధిక మహిమను" పొందడానికి "ప్రాచీన స్వభావమును వదలుకొని నవీన స్వభావమును" ధరించుకోవడమే ప్రతి సంఘసభ్యుని గురియై యున్నది (ఎఫెసీ. 4:22, 23; 2 కొరింథీ. 3:18; 5:17; కొలొస్స. 1:27).

మనలోనే పరిపక్వత చెందుచున్న పాపమరణ బలహీనతలను గూర్చిన నింద నుండి విడుదల పొందుటకు మరియు విడుదలలో నిలిచియుండుటకు మనకు సిలువ యొక్క కృపలు అవసరం. "మేము సత్యమునకు విరోధముగా ఏమియు చేయనేరము గాని, సత్యము నిమిత్తమే సమస్తమును చేయుచున్నాము" 2 కొరింథీ. 13:8. యేసు జీవిత నాణ్యతలోనికి మనమెలా పరిపక్వత చెందామో తెలిపే వివరణయే మనల్ని స్వతంత్రులనుగా చేసే ఒక సత్యమైయున్నది (2 కొరింథీ. 3:3). క్రీస్తు నందున్న దేవుని కృపవలన మరియు మన జీవితాలను గూర్చిన సత్యంవలన, క్రైస్తవులైన మనం దేవుని కుమారులుగాను మరియు కుమార్తెలుగాను అభివృద్ధి చెందడానికి స్వతంత్రులమై యున్నాము (యోహాను 1:17; 2 కొరింథీ. 6:18).

1 కొరింథీ పత్రిక ఏడవ అధ్యాయం నుండి పదహారవ అధ్యాయం వరకు పొందుపర్చబడిన జీవ సూత్రాలను సంఘంలోని సమకాలిన సభ్యుల కోసం వెదుకు చున్న సమయంలో, మనం 1 మరియు 2 భాగాలలో ఉన్న మన వివరణాత్మక పనిని గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.

1. ప్రతి అధ్యాయం ప్రారంభంలో పౌలు సెలవిచ్చిన అంశాలు వ్యక్తిగత భాగాలుగా అధ్యయనం చేయబడినప్పటికినీ, మనం వాటి చారిత్రాత్మక మరియు సాహిత్య పరమైన సందర్భాన్ని మరచిపోకూడదు. ఇది మన వ్యాఖ్యానశాస్త్రాన్ని నియంత్రిస్తుంది; ఇది మనకోసం పొందుపర్చబడినదాని యొక్క "భావాన్ని" ఎలా నిర్వచిస్తామో దృఢపరుస్తుంది. ఉదాహరణకు, అపొస్తలుడైన పౌలుకు అపఖ్యాతిని కలుగ జేయడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారని మనం మరచిపోకూడదు (1 కొరింథీ. 4:3, 15-19). దయచేసి 1 భాగం, రెండవ పాఠంలో ఐదు మరియు ఆరు సంగతులను చూడండి. అలాగే 1 భాగం, మూడవ పాఠంలో ఉన్న "మేము, మీరు, వారు" అనే చార్టును కూడా పరిశీలించండి. పౌలు 1వ కొరింథీ పత్రికలో వారిని బయట పెట్టలేదు కాని ఈ దొంగ అపొస్తలులు ప్రారంభం నుండి ఉన్నారు.
2. మన నాలుగు సామర్థ్యాలు లేఖనాలన్నిటికి సందర్భమైయుండగా, మనం 2వ భాగం, ఒకటవ పాఠాన్ని పరిశీలించాలని కోరుతున్నాం. లేఖనాలు నేర్చుకోవడ మనేది మొదట మనసులకు వస్తుందని అర్థం చేసు కుంటాము. అదే సమయంలో మనం నేర్చుకుంటున్నామో లేదో అనే సంగతిని మన మనస్సాక్షి పరీక్షిస్తూఉంటుంది. "మంచి, చెడు అని మనం నమ్మేదానితో అది సరితూగు తుందా?" అని మన మనసాక్షి అడుగుతుంది. మన మనస్సులలో అర్థం చేసుకున్న ఈ లేఖనాల

సారాంశంలో గనుక మనకు విశ్వాసమున్నట్లయితే, సమాచారము మన హృదయాలలో ఒక భావోద్రేకంగా మారుతుంది. విశ్వాసం మన హృదయాలలో వృద్ధిచెందుతుంది. దేవుని చిత్తం చేయడానికి మన విశ్వాసం మన ఆసక్తికి ఇందనం అవుతుంది (యోహాను 2:17). మన హృదయాలలో మరియు మన మనస్సులలో అంతర్గతమైన దానిని మన శరీరాల ద్వారా సాధకము చేస్తాము. కొరింథీ పత్రికలయందు ఒక మానవునిలో ఉండే ఈ నాలుగు సామర్థ్యాలను గూర్చి చాలా చెప్పబడింది. దయచేసి 2వ భాగం, ఒకటవ పాఠాన్ని పరిశీలించండి. క్రైస్తవులు ఎరిగో, ఎరుగకుండానో శ్రద్ధ నిలపాల్సిన అవసరమున్నది, ఎందుకంటే మన అవసరతలలో ఒక దానిని సంతృప్తి పరచుకొను నిమిత్తం ఒక విధానాన్ని మనం ఎల్లప్పుడు నేర్చుకోవడానికి చూస్తున్నాం; అయినను, మనకు సత్యం అవసరం. మనలో ఉన్న దేవుడిచ్చిన అవసరతల కొరకు తృప్తిని పొందునట్లు మనను గూర్చిన సత్యమును మనం నేర్చుకొంటాము. దేవుడు మానవుని ఎందుకు, ఎలా సృష్టించాడు అనే సత్యాన్ని మనకిచ్చాడు.

3. వాటి సంతృప్తి కొరకు మనల్ని మన భౌతిక వాస్తవికతలోనికి తీసుకెళ్లు అక్కరలు ఉన్నాయి. పౌలు ఈ పత్రికలు వ్రాసిన సమయంలో అతనికి వీటిని గూర్చి తెలుసా? ఖచ్చితంగా అతనికి తెలుసు ఎందుకంటే అతడు 1 కొరింథీ ఐదు మరియు ఆరు అధ్యాయాలలో లైంగిక సంబంధాలను గూర్చి సాతానుని అబద్ధాలను తప్పించుకొమ్మని సంఘాన్ని హెచ్చరించాడు. ఈ బలమైన అవసరతను సంతృప్తి పరచుకోవడానికి సరియైన మార్గమే 4వ భాగంలో ఉన్న మన ఒకటవ పాఠంలోని అంశం. "భోజన పదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకును నియమింపబడియున్నవి" అని మన స్వాభావిక లైంగిక అవసరతల చర్చలో పౌలు ఎందుకు చెప్పాడు? భౌతిక శరీరంలో నివసించే ప్రజల కొరకు ఖచ్చితంగా ఇది కూడా చాలా బలమైన అక్కర అని అతడు అర్థం చేసు కొన్నాడు. అయితే తాము స్వంతంగా సాధించామని తలుస్తూ అతిశయించుచున్న మనుష్యుల సంగతి ఏమిటి? వారు ఒక ఉన్నతమైన జీవితాన్ని నేర్చుకుని ఆశీర్వదించబడ్డారు, కాని ఇదంతయు తమ స్వంత తలాంతులను బట్టే అని చెప్పుకోవాలని కోరారు. 1 కొరింథీ. 4:6-8 చూడండి. సాధించటానికున్న ఒక అవసరతతో వారు జన్మించారు. వారు తాము సాధించిన వాటి ఆధారంగా సాంఘిక అంగీకారమును కోరారు, ఎందుకంటే ప్రజలు మహిమ కొరకైన తమ అవసరతను సంతృప్తి పరచుకొను విధానం ఇదే. ఈ పరిస్థితిలో సంఘసభ్యులు తమలో తాము యదార్థవంతులుగా లేరు. విషయం ఏమిటంటే, ప్రజలందరి వలెనె వారు కూడా సాధించడానికి ఒక అవసరతను కలిగియున్నారు. దేవుడు మనలో అంతర్గతం చేసిన స్వాభావిక అక్కరలను గూర్చి దేవుడు, యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ ఎరిగిన వారైయున్నారు. మనం గనుక మన స్వాభావిక అక్కరలను గూర్చి జాగ్రత్త కలిగియుండకపోతే, మన అవసరతల కొరకైన సంతృప్తిని కనుగొనునట్లు మనకు సహాయం చేయడానికి ఈ పత్రికలలో ఉద్దేశించబడిన సమాచారాన్ని మనం అభినందించము. దేవుడు మనలో ఉంచిన అవసరతలను గూర్చి సాతానుకు తెలుసు కాని వాడు మనకు అబద్ధాలు చెప్తాడు. ఈ విధంగానే వాడు హవ్వను మోసగించాడు (2 కొరింథీ. 11:3).

ప్రత్యేకమైన అంశాలకు సంబంధించి దేవుని జ్ఞానం చేత అభివృద్ధి చెందుటకు క్రీస్తు శరీరంలోని ప్రతి సభ్యుని కొరకైన స్వాతంత్ర్యమును గూర్చియే 4వ భాగంలో పాఠాలు సమర్పింపబడినవి. "వాటి విషయము" అనేటటువంటి అలాంటి ఇతర మాటలతో పౌలు పరిచయం చేసిన అంశాలను అధ్యయనం చేయడం ద్వారా మనం పౌలు నిర్మాణాన్ని వెంబడిద్దాం. అంశాలు క్రింది విధంగా ఉంటాయి:

| | | |
|---|---|---|
| ఒకటవ పాఠం | : | మానవాళి యొక్క లైంగిక భావోద్రేకం |
| రెండవ పాఠం | : | పరిపక్వతగల మనస్సాక్షి పనిచేయు విధానం |
| మూడవ పాఠం | : | క్రీస్తునందున్న స్వాతంత్ర్యము |
| నాలుగవ పాఠం | : | యుగయుగాలు ఆ బండ, యేసుక్రీస్తే |
| ఐదవ పాఠం | : | ప్రభురాత్రి భోజనం |
| ఆరవ పాఠం | : | లోకంలో "క్రీస్తునందు"న్న జీవితం |
| ఏడవ పాఠం | : | దేవుని ప్రజలు |
| ఎనిమిదవ పాఠం | : | సర్వోత్తమమైన మార్గము |
| తొమ్మిదవ పాఠం | : | మృతుల పునరుత్థానం |